# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 22 | మార్చి | 2024          పేజీలు: 8


## సూర్యాపేట జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ఠ చర్యలు

ఇంజనీర్లకు దిశానిర్దేశం.
వేగవంతంగా అప్రోచ్ కెనాల్ పనుల పూర్తితో శనివారం త్రాగునీరు సరఫరా.
కలెక్టర్ ఎస్.వెంకట్రావు.

2



# హుజూర్‌నగర్‌కు ఐటీఐ కళాశాల




### కళాశాల ఏర్పాటుకు రూ. 41.28 కోట్లు మంజూరు చేసిన నీటి పారుదల, పౌరసఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్, మార్చి 21 (ప్రజా జ్యోతి):హుజూర్ నగర్ లో ఏటా 110 మంది విద్యార్థులకు లాభం చేకూరేలా ప్రభుత్వం ఐటిఐ కళాశాల ఏర్పాటు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఐటిఐ లో పాత కోర్సులతో పాటు అదనంగా 5 రకాల కొత్త ట్రేడ్ లను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఫిట్టర్ లో రెండు యూనిట్లలో 40 మంది విద్యార్థులకు విద్యానభ్యసించే అవకాశం ఉంది. రెండేళ్ల వ్యవధి ఉండే ఈ కోర్సును ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేసింది. అలాగే ఎలక్ట్రీషియన్ ట్రేడ్ లో 2 యూనిట్లలో 40 మంది విద్యార్థులకు రెండేళ్ల విద్య, డ్రాఫ్ట్ మ్యాన్ సివిల్ ట్రేడ్ లో 2 యూనిట్లలో 40 మంది విద్యార్థులకు, డీజిల్ మెకానిక్ ట్రేడ్ లో 2 యూనిట్లలో 40 మంది విద్యార్థులకు, వెల్డర్ ట్రేడ్ లో 2 యూనిట్లలో 30 మంది విద్యార్థులకు ఒక ఏడాది కోర్సు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఐటిఐలో ప్రభుత్వం సివిల్ పనులు, యంత్రాంగం, పరికరాలు, ట్రైనర్లు, మానవ వనరుల ఏర్పాటు కోసం అత్యవసర వ్యయం కింద 41.28 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయంతో ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ, రోబోటిక్స్, ఆటోమేషన్ సీఏడి సీఎఎం, సీఎన్ సి మెషీనింగ్, అడ్వాన్స్ ప్లంబింగ్ ఆడిటివ్ మానుఫ్యాక్చరింగ్ వంటి 23 స్వల్పకాలిక

..మిగతా 2లో

## బీఆర్ఎస్ నాయకుల అక్రమ నల్లాలకు చెక్

### పేరూరు గ్రామంలో అధికారుల పరిశీలన
### నీటి సమస్యను తీర్చడంతో గ్రామస్థుల హర్షం





హాలియా,మార్చి 21(ప్రజా జ్యోతి): అనుముల మండలం పేరూరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు అక్రమంగా ఏర్పాటుచేసుకున్న భగీరథ కనెక్షన్లను అధికారులు తొలిగించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేరూరు గ్రామానికి చెందిన దేవాలయ మాజీ చైర్మన్ రామలింగయ్య, కొంతమంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ కి, అక్రమంగా పబ్లిక్ నల్లాలను ఏర్పాటు చేసి, కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారి ఇంటి ముందు ఏర్పాటుచేసుకున్నారు. మిషన్ భగీరథ మెయిన్ పైపులైన్ నుంచి నీరు కేవలం ఓవర్ హెడ్ ట్యాంకులోకి సప్లై చేయాల్సి ఉంటుంది. ఆ మెయిన్ పైప్ లైన్ నుంచి పేరూరు గ్రామంలో అక్రమంగా కనెక్షన్లు తీసుకుని ఇళ్లలోకి నల్లాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో గ్రామానికి సంబంధించిన మంచినీటి ట్యాంకులకి పబ్లిక్ ట్యాప్ లకు వాటర్ ప్రెజర్ సరిపోకపోవడంతో ఓవర్ హెడ్ ట్యాంకులకు నీరు ఎక్కడం లేదు. దీంతో గ్రామంలో నీటి సమస్య తీవ్రతరం దాల్చింది. ఆర్డబ్ల్యూఎస్, ఎస్ఈ, డీఈ, ఏఈ, ఇతర అధికారులు గ్రామాన్ని సందర్శించి, అక్రమంగా ఏర్పాటుచేసుకున్న నల్లాలను తొలగించారు. దీంతో వాటర్ ప్రెషర్ పెరిగి ట్యాంకులకు నీరు చేరుతుండటంతో పేరూరు వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## ఉపాధి హామీ పథకంలో గోల్‌మాల్

ఉపాధి పనుల రికార్డులు లేవు.. కొలతలు లేవు.
గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కుమ్మక్కై గోల్మాల్ లెక్కలు
తుంగతుర్తి మండల కేంద్రంలోనే అత్యధికంగా 1,32,903/-తప్పుడు లెక్కలు
రికవరీకి చర్యలు చేపట్టిన అధికారులు

2

## నాడు సారు కారు 16.. నేడు కారే వద్దు సారు...

పార్లమెంట్ ఎన్నికల్లో తృతీయ స్థానానికే బిఆర్ఎస్ పరిమితం
టికెట్ ఇస్తాం రండి బాబో అంటున్న కెసిఆర్... వద్దు బాబో అంటున్న నేతలు
పేక మేడలా కూలుతున్న బిఆర్ఎస్ కోటలు..

2







# నాడు సారు కారు 16... నేడు కారే వద్దు సారు...

సంస్థాన్ నారాయణపురం, మార్చి 21, (ప్రజాజ్యోతి) : " సారు కారు 16" అని నినాదం నుంచి " కారే వద్దు సారు" అనే పరిస్థితికి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ దిగజారినట్లుగా పరిస్థితులు మారిపోతున్నాయి. రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాలుగు నెలల క్రితం వరకు ఎంతో పటిష్టంగా ఉన్నట్లు కనిపించేది. నేడు పార్లమెంటు ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని పిలిచినా పట్టించుకునే ప్రథమ శ్రేణి నాయకులే కరువైనట్టుగా పరిస్థితులు మారిపోతున్నాయి. ఇసుక గోడలతో అందంగా నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ కోటలు నేడు పేక మేడలా కూలిపోతున్నాయి. అధికారం కోల్పోయిన నాలుగు నెలలకే పార్లమెంటు ఎన్నికల కోసం సీట్లు ఇస్తాం బాబు రండి అని పిలిచినా మాకొద్దు సారు అంటూ పెద్ద నాయకులంతా పారిపోతున్న వైనం రాష్ట్రవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తున్నది. అందుకనుగుణంగానే పలువురు ముఖ్య నేతలు కారు దిగి కాంగ్రెస్, బిజెపి పార్టీలలో చేరుతుండడం పార్లమెంటు టికెట్లను తెచ్చుకుంటుండడం నిత్య కృతంగా మారింది. ఒక వైపు పార్టీ ఓడిపోయి, అధికారం కోల్పోయి అష్ట కష్టాలు పడుతున్న బిఆర్ఎస్ కు, మరో వైపు అధినేత కెసిఆర్ కూతురు కవిత లిక్కర్ స్కామ్ లో అరెస్టు కావడం పార్టీని అతలాకుతలం చేస్తున్నది. కవిత కోసం టిఆర్ఎస్ అగ్ర నాయకులంతా ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండడంతో పార్టీని పట్టించుకునే పరిస్థితులు కనిపించడం లేదు. దీనితో బిఆర్ఎస్ నాయకులంతా కారు దిగి ఎవరి దారిన వారు పారిపోతున్నట్లు స్పష్టమవుతున్నది. రాష్ట్రంలో మూడో స్థాయికి దిగజారిన బిఆర్ఎస్ పార్టీ నుంచి పార్లమెంటు టికెట్లు కావాలని అడిగే ప్రథమ శ్రేణి నాయకులే కరువైపోతున్నట్లు స్పష్టమవుతున్నది. ఇక పార్టీ నాయకత్వం ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులని నమ్ముకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. బిఆర్ఎస్ పార్లమెంట్ టికెట్ కోసం అనేకమంది పోటీపడి పైరవీలు చేసుకునే స్థాయి నుంచి టికెట్ ఇస్తామన్నా మాకొద్దు బాబోయ్ అనే స్థాయికి నేడు బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి దిగజారిపోయినట్లు కనిపిస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలకు టికెట్లు కావాలని కోరే పెద్ద నాయకులే కరువైపోయినట్లు కనిపిస్తున్నది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ రెడ్డి కోసం ఎప్పటినుంచో వెంపర్లాడిన సుఖేందర్ రెడ్డి నేడు సైలెంట్ అయిపోయారు. మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి నల్లగొండ పార్లమెంట్ స్థానం కోసం ప్రయత్నాలు చేసి తీరా టికెట్టు ఇద్దామనే ఆలోచన నాయకత్వానికి వచ్చేసరికి రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మారిపోతుండడం చూసి సైలెంట్ అయిపోయినట్టుగా తెలుస్తుంది. దీనితో బిఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే తాము గెలవలేవమనే స్థితికి నాయకులు చేరుకున్నట్లు తెలుస్తుంది. అధికార కాంగ్రెస్ పార్టీ లో చేరి టికెట్ తెచ్చుకోవాలనే ప్రయత్నం చేసిన కొందరు బిఆర్ఎస్ నేతలు కూడా విఫలమయ్యారు. ఆ రేసులోనే ఉన్న హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బిఆర్ఎస్ నుంచి టికెట్ వద్దని, కాంగ్రెస్ నుంచి ప్రయత్నించి చివరకు బిజెపిలో చేరి టికెట్ సాధించారు. ఇక భువనగిరి పార్లమెంట్ నుంచి బిఆర్ఎస్ టికెట్ రేసులోకి వచ్చిన మాజీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి లు సైతం తమ ప్రయత్నాలను విరమించుకున్నట్లు తెలిసింది. ఇక బిఆర్ఎస్ టికెట్లు ఆశించే మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎవరు లేకపోవడంతో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డిని నల్లగొండ పార్లమెంటుకు, ఆలేరు ఎమ్మెల్యే టికెట్ ను ఆశించి బంగ పడిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌ను భువనగిరి పార్లమెంటు నియోజక వర్గం నుంచి పోటీ చేయాలనీ బిఆర్ఎస్ అధిష్టానం ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. వారి పేర్లను కూడా ప్రకటించకుండా బిఆర్ఎస్ నాయకత్వం నాన్చుడు ధోరణి అవలంబిస్తూ వస్తున్నది. ప్రస్తుతానికి ఎంపిక చేసిన నాయకులను ప్రకటిస్తారా లేదంటే వారు కూడా వద్దంటే మరికొందరిని ఎంపిక చేస్తారా అనేది ప్రశ్నలుగా మారాయి. ఈ విషయం కార్యకర్తలకు మింగుడు పడని పరిస్థితినీ కల్పిస్తున్నది. ఇప్పటికే పార్టీ ఓడిపోయి , ప్రభుత్వం కోల్పోయి నీరసపడిపోయిన మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా లేకపోవడం బి ఆర్ ఎస్ నాయకత్వానికి అగమ్య గోచరంగా మారినట్లు తెలుస్తుంది.

# హుజూర్‌నగర్‌కు ఐటిఐ కళాశాల

**మొదటి పేజీ తరువాయి...**

కోర్సులతో పాటు న్యూ ఢిల్లీలోని జాతీయ వృత్తి శిక్షణ మండలి (ఎన్.సి.టి.వి) ఆమోదించిన ఆరు దీర్ఘకాలిక ట్రేడ్స్ లో 40 అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశ పెట్టనుంది. హుజూర్ నగర్ లో కొత్త కోర్సులతో పాటు పాత కోర్సులు 1. మానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషీన్, 2. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ 1 ఏడాది కోర్సు, డిజిటల్ మానుఫ్యాక్చరింగ్ ఒక యేడాది కోర్సు, 3.ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్సుడ్ టూల్స్ ఒక యేడాది, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్) 2



ఏళ్ల కోర్సు, అడ్వాన్స్ డ్ సి ఎన్ సి మెషీనింగ్ టెక్నీషియన్ రెండేళ్ల కోర్స్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్ రెండేళ్ల కోర్సులు ఉంటాయి. ఈ కోర్సుల కోసం 17 రెగ్యులర్ ఉద్యోగులను, 5 ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీంతో హుజూర్ నగర్ లో ఐటిఐ ఏర్పాటు వల్ల 110 మంది విద్యార్థులకు సాంకేతిక విద్య అందుతుండడంతో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ఉపాధి హామీ పథకంలో గోల్‌మాల్

**ఉపాధి పనుల రికార్డులు లేవు.. కొలతలు లేవు.**

**గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కుమ్మక్కై గోల్మాల్ లెక్కలు**

**తుంగతుర్తి మండల కేంద్రంలోనే అత్యధికంగా 1,32,903/-తప్పుడు లెక్కలు**

**రికవరీకి చర్యలు చేపట్టిన అధికారులు**



తుంగతుర్తి, మార్చి 21 (ప్రజాజ్యోతి): ఉపాధి హామీ పథకం అవినీతిపరులకు బంగారు పథకంగా మారింది. పనులు చేయకుండానే బిల్లులు మంజూరు చేస్తుండడంతో పథకం లక్ష్యం అవినీతి పరుల పాలవుతుంది. పనులు పర్యవేక్షించాల్సిన మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు లంచం తీసుకొని ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.తుంగతుర్తి మండలంలో గత ఆర్థిక ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులపై గడిచిన వారం రోజులపాటు గ్రామాలలో చేపట్టిన సామాజిక తనిఖీకి సంబంధించిన ప్రజా వేదికను తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం అధికారులు 13వ విడత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఏ పి డి మధుసూదన్ హాజరయ్యారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో 2022నుంచి 2023 సంవత్సరం వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపపై సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో చేసిన కూలీల పేర్లను హాజరు పట్టికలో ఉన్నట్లుగా ఆన్‌లైన్‌లో సరిగా నమోదు చేయకపోవడంతో కూలీలు నష్టపోయారని అధికారులు గుర్తించారు.కూలీలకు రావలసిన డబ్బులు అందిచే విధంగా కృషి చేస్తామని వెల్లడించారు. గ్రామ పంచాయతీలో కొత్తగూడెం 7450,గానుగ బండ 6000,మానాపురం 6400,రావులపల్లి ఎక్స్ రోడ్ 11000, సింగారం తండా 5700,గొట్టిపర్తి 4000,కాశీ తండా 9300,రామన్నగూడెం 8870,ఏనకుంట తండా 12175, గుడి తండ 1000, సూర్య తండా 7000, బాపన్ భాయి తండా 4691, బండరామారం 11194, మంచ్య తండా78297, సంగెం 29182, అన్నారం 8031,వెంపటి 2000, తూర్పు గూడెం 4000, వెలుగు పల్లి 20,356, కేశవపురం 39061, రావులపల్లి 24000, దేవుని గుట్ట తండా 12253, తుంగతుర్తి మండల కేంద్రంలో అత్యధికంగా1,32,903, మొత్తం మండలంలో రికవరీ సొమ్ము 4,45,517 రూపాయలు నమోదు చేసినట్లు పిడి మధుసూదన్ తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ , టెక్నికల్ అసిస్టెంట్ పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.రికార్డులు సరిగా లేవని, కొన్ని రికార్డులు వ్యవసాయ పనులకు సంబంధించిన నిధులు కరెక్టుగా లేకపోవడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.చాలా గ్రామాల్లో ఉపాధి హామీ పనులలో అవకతకులను గుర్తించిన అధికారులు అక్రమాలకు పాల్పడిన అధికారులకు నోటీసులు జారీ చేయాలని పీడీ సూచించారు. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు తనిఖీ బృందాలను కూడా తప్పుదోవ పట్టించారని అధికారులు గుర్తించారు. ఫీల్డ్ అసిస్టెంట్ లు ఏపీవో కలిసే నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఆరోపించడం కోసం మెరుపు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి శైలజ ఎంపీడీవోలు శేషు శర్మ, భీమ్ సింగ్ నాయక్, ఏపీఓ వెంకన్న, గ్రామ కార్యదర్శులు,ఆనంద్, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ఠ చర్యలు

**ఇంజనీర్ల కు దిశానిర్దేశం.**

**వేగవంతంగా అప్రోచ్ కెనాల్ పనుల పూర్తి తో శనివారం త్రాగునీరు సరఫరా.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్, మార్చి 21(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి కలగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని వెబెక్స్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీలలో నీటి ఎద్దడిని గుర్తించి తగు చర్యలకై నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు.త్రాగునీరు అయ్యే పైపులు ఎవరైనా పగలకొట్టడం జరిగితే పరిశీలన చేసి అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు.అత్యవసర గ్రామాల్లో ట్యాంకర్స్ ద్వారా త్రాగు నీటి సరఫరా చేయాలని ఎంపీడీఓ లు,మున్సిపల్ కమిషనర్ల ను ఆదేశించారు.గ్రామాల్లో చేతి పంపులలో గల మట్టి,మరమ్మతులు అందుబాటులో ఉన్న నిధులతో చేపట్టాలని సూచించారు.జి.పి.లు,మున్సిలల్



వార్డులలో ఆయా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఫోటోలు పెట్టాలని సూచించారు.పాలేరులో ఇంటెక్ వెల్ కి నీరు అందక పోవడం తో అప్రోచ్ కెనాల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్రోచ్ కాలువ పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.వేసవి దృష్ట్యా సంబంధిత ప్రాంత ప్రజలకు త్వరితగతిన త్రాగునీరు అందించాలని సూచించారు.జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున ఇప్పటికే పాలేరు రిజర్వాయర్ లో నీటి నిలువలు తగ్గడం తో ఇంటెక్ వెల్ కి నీరు అందకపోవడం వలన అప్రోచ్ కెనాల్ కి నీరు అందక గతంలో వర్షపు వరద నీరు,బురద మట్టి తో పూడి పోవడంతో అట్టి పనులను మిషన్ లతో వేగవంతంగా చేపట్టడం జరుగుతుందని శనివారం నాటికి త్రాగు నీరు సరఫరా చేస్తామని తెలిపారు.సూర్యాపేట నియోజక వర్గంలో ఆత్మకూరు (ఎస్),చివ్వెంల, సూర్యాపేట,కోదాడ నియోజక వర్గంలోని మోతె, తుంగతుర్తి నియోజక వర్గంలో జాజిరెడ్డి గూడెం, మద్దిరాల, నాగారం, నూతనకల్, తుంగతుర్తి. సూర్యాపేట మున్సిపాలిటీ లో 7 వార్డులలో మొత్తం 169 గ్రామ పంచాయతీలు, సూర్యాపేటలో విలీనం అయిన 24 మొత్తం 353 హాబీటెషన్ల కు శనివారం రోజున త్రాగునీటిని అందిచడం జరుగుతుందని ఆయా మండల, మున్సిపాలిటీ ప్రజలు సహకరించా లని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో నిర్వహించాల్సి ఉన్న పదవ తరగతి పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని సెల్ ఫోన్ లను ఎక్కడ కూడా అనుమతించ వద్దని తహశీల్దార్లు, కమిషనర్లు,ఎంపీ ఓ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.జిఓ లు,తహశీల్దార్లు, ఎంపీడీఓ లు,ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.


# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి**



మునగాల మార్చి 21(ప్రజా జ్యోతి): రబ్బీలో తక్షణమే వరి పంటను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే బోర్ల కింద సాగు చేసిన వరి ధాన్యం కట్టింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాభావంతో ఇప్పటికే సగం వరి చేలు ఎండిపోయాయని ఆయన అన్నారు, ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోతే చేతికి అందిన పంటను రైతులు మధ్య దళారీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ధాన్యాన్ని నిల్వ చేయడానికి రైతుల వద్ద గోదాములు లేవన్నారు, ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల బ్యానర్లు పెట్టాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కూడా ఈ రబీ లోనే ఇవ్వాలన్నారు మద్దతు ధరలకు కొనుగోలు చేయని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రబి సీజన్లో వరి కోతలు మొదలై పది రోజులు అవుతున్న నేటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారు అని అన్నారు. ఈ రబ్బీ సీజన్లో మొదట బస్తా వరి ధాన్యం 2100 రూపాయలకు కొనుగోలు చేసినారు నేడు 1750 కొనుగోలు చేస్తున్నారు తక్షణమే జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీలతో, రైతు సంఘాలతో, మిల్లర్లతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందే ఏర్పాటు చేయాలని కలెక్టర్ గారిని కోరారు.

# బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు



మునగాల మార్చి 21 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు క్రికెట్ టోర్నమెంట్ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ను లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం చైర్మన్ సారిక చిన్న రామయ్య ప్రారంభిస్తారని అన్నారు. మొదటి బహుమతి 10000 రూపాయలు దాత వై. మహేష్ (శ్రీ లక్ష్మీనరసింహ ఇంజనీరింగ్ వర్క్స్ ప్రొపరేటర్), రెండవ బహుమతి 7000 రూపాయలు నూకల మధుసూదన్ రెడ్డి , మూడవ బహుమతి 5000 రూపాయలు సోమపొంగు ఉపేంద్ర బాబు (ఎస్సై పంజాగుట్ట హైదరాబాద్), నాలుగో బహుమతి 3000 రూపాయలు (అడిదెల భూపాల్ రెడ్డి), బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్ షీల్డ్ దాత మేకల రామారావు, ఈ క్రీడా పోటీలకు సంప్రదించాల్సిన నెంబర్లు 9542567959, 9959909927, 9948295126 నెంబర్లను సంప్రదించాలని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ టోర్నమెంటును నిర్వహించడానికి సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గాలికుంటు వ్యాధి టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



తుంగతుర్తి మార్చి 21(ప్రజా జ్యోతి): పశువులలో వచ్చే గాలు కుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవి ప్రసాద్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పశువులకు గాలుకొంటు వ్యాధి టీకాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రతి రైతు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని లేనిపక్షంలో పశువులు మరణించే ప్రమాదం ఉందన్నారు. పాలిచ్చే పశువుల్లో టీకాలు వేయించినట్లయితే పాల దిగుబడి పూర్తిగా పడిపోయే అవకాశం ఉందన్నారు. సూడి కట్టిన పశువులు గాలుకుంటి వ్యాధి సోకినట్లయితే కడుపులో దూడలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు 197 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇట్టి టీకా కార్యక్రమం వచ్చే నెల 14 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు సుష్మ, బుచ్చిబాబు, మహేష్, రైతులు ఫజారుద్దీన్ ,రాజు, వీరయ్య, వెంకన్న, శీను తదితరులు పాల్గొన్నారు.





# గర్భిణులు,బాలింతలు పోషకాహారం తీసుకోవాలి - సీడీపీఓ గంధం పద్మావతి

నిడమనూరు,మార్చి 21(ప్రజాజ్యోతి): గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా పోషకాహారాన్ని తీసుకోవాలని సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. మండలంలోని ముకుందాపురం సెక్టార్ లోని ముకుందాపురం అంగన్ వాడీ కేంద్రంలో గురువారం పోషన్ అభియాన్ కార్య క్రమంలో పోషకాలున్న ఆహారాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మిల్లెట్ల ఉపయోగాలు వాటిని ఎలా వినియోగించుకోవాలి. తల్లులు, గర్భిణులు ఎంత పరిమాణంలో తీసుకోవాలి. పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాల్సిన అవసరాలను వారికి వివరించారు. భారత సమాజం ఆరోగ్య సమాజంగా ఉండాలని, చిన్నారుల ఆరోగ్యం మీదనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజరాజేశ్వరి, అంగన్వాడీ టీచర్లు అంబటి నాగమణిమ్మ, అరుణ ,ప్రేమలత, జ్యోతి ,ఆశా వర్కర్లు గోవిందమ్మ సైదాబి,తల్లులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**తాహసిల్దార్ రమణారెడ్డి హెచ్చరిక**




తుంగతుర్తి మార్చి 21 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ స్థలాలను ఆక్రమించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని తాహసిల్దార్ చామల రమణారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని మద్దిరాల రోడ్డులో గల సర్వేనెంబర్114 ఏ లో ప్రభుత్వ భూమి పద్దెనిమిది గుంటలు ఉందని తెలిపారు. ఇట్టి భూమిని ఎవరైనా ఆక్రమించిన ఎడల సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమూద్ అలీ, ఎస్సై భగవాన్ తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# 31 లీటర్ల నాటు సారా పట్టివేత

మిర్యాలగూడ, మార్చి 21, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం శివార్లలో గురువారం ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 31 లీటర్ల నాటు సారాను పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎల్. మహేశ్వర్ రెడ్డి తెలిపారు. నిందితుడు ఐలాపురానికి చెందిన బాణావత్ హుస్సేన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎసై లు జె. రాఘవేందర్,వై లావణ్య,సిబ్బంది శ్రీవాణి,లతీఫ్,అనిల్ కుమార్,సుభాష్, ప్రభు వరం తదితరులు ఉన్నారు.

# నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు బెజవాడ గోవర్ధన్**



మునగాల మార్చి 21(ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రం లో నాయి బ్రాహ్మణ జిల్లా నాయకులు బెజవాడ గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బీసీ కులాల్లో సంఘాల కి మరియు ఓసి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభసూచికం, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తి పై జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల కి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా, రాజకీయంగా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు భారీ నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డికి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి కి మరియు మంత్రి మండలికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# గర్భిణులు,బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

**అంగన్వాడీ టీచర్ కందుల నిర్మల**

కొండమల్లేపల్లి,మార్చి21(ప్రజాజ్యోతి): గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడీ టీచర్ కందుల నిర్మల అన్నారు.కొండమల్లేపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని అజ్మాపురం సెక్టార్ల లో పెద్దగట్టతండ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్లాపురం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆంగోతు విజయ, ఆశా వర్క కందుల ఝాన్సీ,ఆయా నల్లబోతు జ్యోతి , ఆర్ అనిత,కే. సుహాసిని, గుండాల మంగమ్మ, మరియు పిల్లలు ,తల్లులు , బాలింతలు, గ్రామపెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.



# పల్లెల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

ఒగ్గు దేవయ్య



పెన్ పహాడ్ మండలం మార్చి 21(ప్రజా జ్యోతి): పల్లెల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య అన్నారు.గురువారం నాగుల పహాడ్ గ్రామంలోని వైకుంఠధామాలకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మాట తప్పకుండా అమలుపరుస్తుందని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని అన్నారు.మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు,తూముల భుజంగరావు సహకారంతో అన్ని గ్రామాలలో మిగిలి ఉన్న మట్టి రోడ్లకు సీసీ రోడ్లు వేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీసాల సోములు, దుర్గయ్య, పేరపంగి కొండలు, నాగరాజు, లింగయ్య ,వెంకన్న, ఇంద్రయ్య, వీరయ్య, మీసాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

అధ్యక్షుడిగా సాముల రామిరెడ్డి

హుజూర్ నగర్ , మార్చి 21 (ప్రజాజ్యోతి): న్యాయవాదుల బార్ అసోసియేషన్ కు నిర్వహించ తలపెట్టిన ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు మంత్రి ప్రగడ సుందర రాఘవరావు, ఒట్టికూటి అంజయ్యలు గురువారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. అన్ని పదవులకు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఒక్కొక్క పదవికి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే మిగిలినందున బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు వారు తెలిపారు. అధ్యక్షులుగా సాముల రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా గుగులోతు వెంకటేష్ నాయక్, కోశాధికారిగా బానోతు సురేష్ కుమార్, లైబ్రరీ కార్యదర్శిగా చిత్రం విశ్వనాథం, కార్యవర్గ సభ్యులుగా ఉదారి యాదగిరి, కమతం నాగార్జున, గొట్టే ప్రశాంత్, రామినేని వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు రాఘవరావు, అంజయ్య లు ప్రకటించారు. కాగా సహాయ కార్యదర్శి పదవికి నలుగురు నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ వారందరూ తమ, తమ నామినేషన్ లను ఉపసంహరించుకోవడంతో ఆ పదవిని ఖాళీగా ఉంచినట్లు వారు వివరించారు. కాగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన న్యాయవాదుల బార్ అసోసియేషన్ కార్యవర్గానికి పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.



# "శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట" మహోత్సవ ఆహ్వాన పత్రికఆవిష్కరణ



మునగాల మార్చి 21 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో శ్రీశ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి, హనుమాన్, జీవధ్వజ శిఖర గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, ద్వారపాలక, ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర దేవాలయకమిటీ చైర్మన్ జూకురి అంజయ్య, మాట్లాడుతూ, ఏప్రిల్ నెలలో 17,18,19,20,21, తేదీలలో నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుపుటకు వేదమూర్తులైన, బ్రాహ్మణులచే, గ్రామ ప్రజల సమక్షంలో ముహూర్తం నిర్ణయించారు, ఇట్టి కార్యక్రమానికి కోదాడ శాసనసభ్యులు నల్లమాదా ఉత్తమ్ పద్మావతిరెడ్డి, ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు, ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు పత్రిక విలేకరులు అధికారులకు సాదరఆహ్వానం పలుకుతున్నాము, ఈ కార్యక్రమంలో వేదపండితులు శ్రీ వారణాసి ఉదయ్ భాస్కర్ చర్మ, బీసీ యువజనసంఘం జిల్లాఅధ్యక్షులు కొంపెల్లి వీరబాబు గౌడ్, గ్రామ ఎంపీటీసీ సభ్యులు గన్న భవాని నరసింహారావు, దొంగరి అప్పారావు, అమరగాని వీరభద్రం, పనస విజయ్,మండవ చిన్న సైదులు, కుడుముల వీరయ్య, బెల్లంకొండ నాగయ్య, మునగలేటి తిరపయ్య, పల్లె శ్రీరాములు, పనస పెద్ద శీను, మండవ వీరబాబు, సిర్ర వీరభద్రం, దొంగరిమోహన్ రావు, బెల్లంకొండ మధు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు

# బిజెపి కుట్ర

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం పద్మ

ఆలేరు, మార్చి 21, (ప్రజాజ్యోతి): భారత ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు కుట్రలు చేస్తున్నారని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ఆర్థికంగా దెబ్బతీసేందుకు కుట్రలు చేస్తున్న బిజెపి ప్రయత్నాలను ఎండగడుతూ ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లాంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన విరాళాలను బిజెపి ప్రభుత్వం సబ్మింపజేయడం భారత ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్బ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఊహాగానాల నేపథ్యంలో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ఖాతాలను విచారణ పేరుతో స్తంభింప చేసేందుకు రచ్చ చేస్తున్నారని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ఓటమి తప్పదని, కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకునేందుకు ఇలాంటి కుట్రలు చేయడం వారికి పరిపాటని, బిజెపి ప్రభుత్వానికి దమ్ము ఉంటే ఎన్నికల్లో నిలబడి సత్తా చూపించాలని, ఇలాంటి చిల్లర విహారాలు చెయ్యరాదని హెచ్చరించారు. బిజెపి ఎన్ని అరాచకాలు సృష్టించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కొనసాగుతుందని, రెండుసార్లు ఓట్లు వేసిన ప్రజలు మోడీ ప్రభుత్వం తీరుతో విసిగిపోయారని, కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ప్రజల స్పందన చూసి ఓర్చుకోలేని బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని, ఈసారి కాంగ్రెస్ విజయం సాధించడం ఉందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని, రానున్న లోక్సభ ఎన్నికలలో బిజెపి ప్రభుత్వానికి ఓటమి తప్పదని అన్నారు.

# పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తులు స్వీకరించండి -ఆర్డివో శ్రీనివాసరావు

బూత్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం





మిర్యాలగూడ, మార్చి 21, ( ప్రజా జ్యోతి ): అర్హులైన వారి నుండి పోస్టల్ బ్యాలెట్ స్వీకరణకు దరఖాస్తులు స్వీకరించాలని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జి శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఏ ఆర్ సి ఫంక్షన్ హాల్ లో బూత్ లెవెల్ అధికారులు సూపర్వైజర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఐదు మండలాలు మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిధిలో మొత్తం 264 పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లకు బ్యాలెట్ ఓట్ల స్వీకరణ పై దిశా నిర్దేశం చేశారు. 85 సంవత్సరాలు దాటిన వారు, పి డబ్ల్యూ డి ఓటర్ల యొక్క వివరాలను, ఓటర్లకు అందజేసే 12డి దరఖాస్తులను అందజేశారు. బూత్ స్థాయి అధికారులు అర్హత కలిగిన ఓటర్ల కు దరఖాస్తులను పంపిణీ చేసి, పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరించి అధికారులకు అందజేయాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో బూతు స్థాయి అధికారులు సూపర్వైజర్లు నిర్వహించవలసిన విధులపై, తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షుణ్ణంగా వివరించారు. మిర్యాలగూడ సెగ్మెంట్ కి సంబంధించిన 30 రూట్ ల సెక్టార్ అధికారులకు, తహసిల్దార్లు, నాయబ్ తాహా సిల్దార్లు, ఆర్ ఐలు, సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆకలిని తీర్చాలన్న సంకల్పం ఎంతో గొప్పది

ఎంఎ స్ప్రెడింగ్ స్మైల్స్ కేంద్రం ఏర్పాటు అభినందనీయం

ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్ నగర్, మార్చి 21 (ప్రజా జ్యోతి):నిరుపేదల ఆకలిని తీర్చాలన్న సంకల్పం ఎంతో గొప్పదని హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం ఎండీ ముఖీధ్ అయాన్ అధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పక్కన ఎంఎ స్ప్రెడింగ్ స్మైల్స్ కేంద్రం ఆర్ డి ఓ శ్రీనివాసులు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఉండి సహాయ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కేంద్రం నిర్వాహకులు ముఖీద్ ఆయాన్ మాట్లాడుతూ ఈ కేంద్రం వద్ద మీకు ఉపయోగపడే వస్తువులను తీసుకెళ్లండి ఉపయోగం లేని వస్తువులను ఇక్కడ పెట్టి వెళ్ళండి (మిగిలిపోయిన భోజనం, పండ్లు, కూరగాయలు, కోడిగుడ్లు, పాలు, బేకరీ ఐటమ్స్, చెప్పులు, బట్టలు, వాటర్ బాటిల్స్, దుప్పట్లు ఇతరత్రా.) అన్నారు. ఫోన్: 8639331173, 8341135893 నెంబర్లను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగర్జునరెడ్డి, ఎఎస్ఐ బలరాంరెడ్డి, నిర్వాహకులు చొప్పరి ఎర్రయ్య, షేక్. అయూబ్, ఎండి షారుక్ ఖాన్, ఇమ్రాన్, సమీర్, జలేందర్, సలీం లు పాల్గొన్నారు.



# పెన్‌పహాడ్‌లో సర్వసభ్య సమావేశం



హాజరైన అధికారులు ప్రజాప్రతినిధులు

పెన్ పహాడ్ మండలం మార్చి 21(ప్రజా జ్యోతి): మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీరు అందక, చేతి పంపులు పనిచేయక, వర్షాలు కురవక త్రాగునీరు కొరత ఏర్పడిందని అన్నారు. త్రాగునీటి విషయాలలో అధికారులు కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా త్రాగునీటిని అందించాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లకు ఉన్న సమస్యలను ఎంపీపీ అడిగి తెలుసుకున్నారు.చీదెళ్ల ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వివిధ గ్రామాలలో తండాలలో త్రాగునీరు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని. వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని,కాళేశ్వరం జలాలు శ్రీరామ్ సాగర్ కాలువ ద్వారా పంట పొలాలకు నీరు రాక పూర్తిస్థాయిలో పంటలు ఎండిపోయి రైతులు గోస పడుతున్నారనిఅన్నారు. ప్రభుత్వము పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని సర్వసభ్య సమావేశంలో అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, పిఎ సిఎస్ చైర్మన్ నాతల జానకిరామ్ రెడ్డి, ఎంపీడీవో జంజాల వెంకటేశ్వరరావు, తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎంపీ ఓ నరేష్, సూపరిండెంట్ బాణాల శ్రీనివాస్,ఏవో కృష్ణ సందీప్, ఏపిఎం అజయ్, ఏపీవో రవి, విద్యుత్ ఏఈ పావని, వెటర్నరీ డాక్టర్ ఎర్రం శెట్టి కిరణ్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, ఎంఈఓ రవి, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పని రెండువందల రోజులు కల్పించాలి

మట్టిపల్లి సైదులు



పెన్ పహాడ్ మండలం మార్చి21(ప్రజా జ్యోతి): జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నందున పనులు లేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగర్ జలాలు రాకపోవడం, ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో అక్కడక్కడ బోర్లు, బావులు ఉన్న దగ్గరే వరి పంటను సాగు చేశారని అన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులు లేకపోవడంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు ప్రతి కుటుంబానికి ఉపాధి పని కల్పించి కూలీలను ఆదుకోవాలని అన్నారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం వెంటనే సాగర్ జలాల ద్వారా నీటిని విడుదల చేసి లిఫ్టుల ద్వారా చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. దూపహాడ్ గ్రామంలో బిపిఎం లేకపోవడంతో లింగాల గ్రామానికి వెళ్లి ఉపాధి వేతనాలను కూలీలు తీసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే దూపహాడ్ గ్రామానికి ప్రత్యేకంగా బిపిఎం ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, ఉపాధి కూలీలు మంజుల, నీలిమ, కవిత, ఉపేంద్ర, వెంకన్న, మల్లయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు





-ఎక్సైజ్ దాడులలో సారాయి స్వాధీనం పలువురు అరెస్ట్ హుజూర్ నగర్, మార్చి 21 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఎక్సయిజ్ సిబ్బంది నిర్వహించిన దాడులలో రెండు ద్విచక్ర వాహనాలతో పాటు సారా స్వాధీనం చేసుకొని పలువురిని అరెస్ట్ చేయడం జరిగిందని హుజూర్ నగర్ ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు.

కొత్త తండాకు చెందిన బాణోత్ బాలా నుండి 10 లీటర్ల సారాతో పాటు, హీరో హోండా గ్లామర్ బండి ని సీజ్ చేయడం జరిగింది. గరిడేపల్లి మండలం మంగాపురం తండాకు చెందిన ధరవత్ సఖ్య సారా తరలిస్తుండగా అతని నుండి 6 లీటర్ల సారాతో పాటు, అతని హోండా డ్రీమ్ నియో బైక్ ని సీజ్ చేసి అతని పై కేస్ నమోదు చేయడమైనది. సుల్తానాపూర్ తండాకి చెందిన అజ్మీరా హుస్సేన్ ఇంటి నుండి 5 లీటర్ల సారాతో పాటు, 400 లీటర్ల బెల్లం వాష్ ను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తి పై కేస్ నమోదు చేయడమైనది. మట్టంపల్లి మండల కేంద్రంలో సారా విక్రయాలు చేస్తున్న బానోతు జ్యోతి ఇంటి నుండి 6 లీటర్ల సారా సీజ్ చేసి ఆమె పై కేస్ నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు జగన్మోహన్ రెడ్డి, గోవర్ధన్, ఎక్సైజ్ సిబ్బంది ధనుంజయ్, నరేష్, రవి, నాగరాజు పాల్గొన్నారు.

## చెవి పోగులు లేకుంటే పశువులకు భవిష్యత్తులో ఇబ్బందులు

చిలుకూరు మండలం నారాయణపురం లో గాలికుంట వ్యాధుల నివారణ టీకాల కార్యక్రమంను పరిశీలిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య

చిలుకూరు : మార్చి 21 (ప్రజాజ్యోతి): చెవి పోగులు లేకుంటే పశువులకు భవిష్యత్తులో ఇబ్బందులు ఉంటాయని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురం గ్రామంలో జరుగుతున్న గాలికుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులకు ఆధార్ నెంబర్ ఎలాగో పశువులకు ప్రత్యేక గుర్తింపు కార్డు సంఖ్య కలిగిన బార్ కోడ్ చెవి పోగులు తప్పనిసరిగా ఉండాలని



సూచించారు. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంట టీకాలు వేయించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గాలికుంట వ్యాధుల నివారణ టీకాల కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరారెడ్డి, సిబ్బంది పరిమళ, వెంకటేశ్వర్లు, నరేష్, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్



ఆలేరు, మార్చి 21, (ప్రజా జ్యోతి): నేటి ఎద్దడితో ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆలేర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని బోర్లలో నీరు లేక ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన పేదలకు అందజేయాలని ఇంటి స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు, ఇళ్ల స్థలాలు లేని వారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇండ్లు కట్టించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతు ప్రవీణ్, బొద్దు ఆంజనేయులు, చౌడబోయిన పరశురాములు పేరు పైలయ్య, మాటూరి జానమ్మ, నాగమణి, పూలమ్మ లక్ష్మి, మహేశ్వరి, పుష్పలత విజయలక్ష్మి, మౌనిక, రేణుక, జానకి తదితరులు ఉన్నారు.

## ఉపాధి కూలీల ఇబ్బందులు పరిష్కరించాలి

ఉపాధి కూలీలతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్.

ఆలేరు, మార్చి 21 (ప్రజాజ్యోతి): వేసవికాలంలో ఉపాధి కూలీలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. గురువారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వారి ఇబ్బందుల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా జాబ్ కార్డు ఉన్న కూలీలందరికీ ప్రభుత్వపరంగా ఉపాధి కల్పించాలని, హాజరు రెండుసార్లకు బదులుగా ఒక్కసారే ఉండాలని, ఉపాధి కూలీలకు ప్రభుత్వం పనిముట్లు కల్పించాలని, పనులు చేపట్టిన ప్రాంతంలో టెంట్లు వేయాలని త్రాగునీటి వసతి కల్పించాలని అన్నారు. కూలీలు ఉన్న ప్రాంతానికి ఐదు కిలోమీటర్లు దాటితే వారికి ప్రభుత్వమే రవాణా చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలను పరిష్కరించని యెడల సిపిఐ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరా మల్లయ్య, లక్ష్మి, స్వరూప, యాదమ్మ, నరసయ్య తదితరులు ఉన్నారు.



## ఘనంగా బింగి సాయిరాం జన్మదిన వేడుకలు



నార్కట్ పల్లి మార్చి 21( ప్రజా జ్యోతి) కోమటిరెడ్డి వెంకటరెడ్డి వీరాభిమాని నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ చెందిన బింగి సాయిరాం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పల్లె నరేందర్ రెడ్డి, వెల్లంల గోపాల్ రెడ్డి, జక్కలిపరమేష్, బింగి శీను, జానీ, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిని స్వల్ప కాలిక చికిత్స ద్వారా నయం చేయవచ్చు

**-డీపీఎంవో సురేష్ బాబు**



హుజూర్ నగర్, మార్చి 21 (ప్రజా జ్యోతి): కుష్టు వ్యాధిని స్వల్ప కాలిక చికిత్స ద్వారా నయం చేసుకోవచ్చునని కుష్టు వ్యాధిని పూర్తిగా నివారించడానికి వైద్య ఆరోగ్యశాఖ ఈనెల 11 నుండి 24 వరకు సర్వే నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ పారామెడికల్ అధికారి మాతంగి సురేష్ బాబు తెలిపారు.గురువారం పట్టణంలో కుష్టు వ్యాధి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఆశా కార్యకర్తలు 20 ఇళ్లను దర్శించి చర్మం మొద్దుబారటం, రాగి రంగు ఆకారంలో స్పర్శ లేని మచ్చలను గుర్తించి పరీక్షల అనంతరం బహుళ ఔషధ చికిత్స ద్వారా మందులు అందించనున్నామని కుష్టు వ్యాధి స్వల్ప కాలంలో పూర్తిగా నయం చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల రామకృష్ణ, ఆశా ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసిన తిరుపతి రవీందర్



చౌటుప్పల్, మార్చి 21( ప్రజా జ్యోతి ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఓబీసీ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు తిరుపతి రవీందర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.





# కొండ మల్లేపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ

**బాలు నాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండమల్లేపల్లి వార్డు సభ్యులు ,గుడి తండా వాసులు**



కొండమల్లేపల్లి మార్చి 21 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణంలోని ఎంపీపీ మన కార్యాలయంలో గురువారం నాడు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికల సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి , పెండ్లి పాకల మరియు డిండి ప్రాజెక్టు పూర్తి చేయడమే నా యొక్క ధ్యేయమని ,రెండున్నర సంవత్సరాలలో ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కృషి చేస్తానని కార్యకర్తలు అందరూ కలిసి మెలసి పనిచేయాలని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి దేవరకొండ నియోజకవర్గం నుంచి లక్ష ఓట్ల మెజార్టీ ఇవ్వడమే ధ్యేయమని,దేశంలో పార్లమెంట్ మెజార్టీలలో నల్లగొండ పార్లమెంట్ స్థానం మొదటి స్థానంలో ఉంటుందని,కాంగ్రెస్ పార్టీలో కొత్త, పాత భేదం లేకుండా ప్రతి ఒక్కరు కలిసి మెలసి పనిచేయాలని కొండ మల్లేపల్లి మండలం నుంచి సుమారు పదిహేను వేల మెజార్టీ తేవాలని కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు.కొండమల్లేపల్లి మండలం ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో ఎక్కువ మెజార్టీ ఇచ్చే మండలంలో మొదటి స్థానంలో కొండమల్లేపల్లి మండలం ఉంటుందని వారు తెలిపారు నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు వారు స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కొండ మల్లేపల్లి పట్టణం నుంచి మాజీ వార్డు సభ్యులు కొణిదాల వెంకటయ్య, మస్కుల శ్రీను , జబ్బు ఎల్లయ్య, శ్రీను, తోటపల్లి కిరణ్ ముత్తోజు జయ శంకర్, మీసేవ మల్లేశ్ తదితరులు పార్టీలో చేరారు.గుడి తండ గ్రామపంచాయతీ నుంచి నేనావత్ సక్రు నాయక్, బాలు నాయక్, నాగేష్, నాగ నాయక్ తదితరులు చేరారు.

ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, జెడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు , వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు ఎంపీటీసీ రామవత్ జగన్ నాయక్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ లు గంధం సురేష్ మాజీ ఎంపీటీసీ లు లాలూ నాయక్, మాడుగుల యాదగిరి ఎండి ఖదీర్, శ్రీను, శంకర్,పాండు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల ఎన్నిక

చౌటుప్పల్ మార్చి 21( ప్రజా జ్యోతి ) మండలంలోని కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గయ్య ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలుగా గంజి నిర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయుడు దుర్గయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎంసి మాజీ చైర్మన్ కైరం కొండ అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## పట్టణానికి వచ్చే ప్రజలు చలివేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలి

**సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 21(ప్రజాజ్యోతి):సూర్యాపేట పట్టణానికి వచ్చే ప్రజలు పట్టణంలో పలు చోట్ల ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్ అన్నారు.సుధాకర్ పివిసి ఆర్థిక సహకారంతో సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు.వేసవిలో ఎండలు తీవ్రంగా ఉంటున్నందున బాటసారులు ఇట్టి చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.సుధాకర్ పివిసి ఎంతోమందికి జీవనో భృతి కల్పించడమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.మా వంతుగా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నేత్రదానం... మరొకరి కంటికి వెలుగునిస్తుంది

**అగర్వాల్ ఐ బ్యాంక్ ఏ జీఎం డాక్టర్ రాజీవ్ కుమార్**
**అతి తక్కువ సమయంలో 21మందికి లబ్ధి చేకూర్చిన డైమండ్ శ్రీనివాస్ చొరవ అభినందనీయం**



మిర్యాలగూడ, మార్చి 21, ( ప్రజా జ్యోతి ): నేడు మనం చేసే నేత్రదానం... మరొకరి కళ్ళకు వెలుగునిస్తుందని అగర్వాల్ ఐ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ రాజీవ్ కుమార్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్రదాతలకు సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ అతి తక్కువ సమయంలోనే 19 మంది దాతల నుండి 38 కళ్ళను స్వీకరించటం హర్ష నియమన్నారు. సేకరించిన కళ్ళ ద్వారా 21 మందికి లబ్ధి చేకూరిందని, కంటి వెలుగు అయిందని ప్రత్యేకంగా చొరవ చూపించిన మాశెట్టి( డైమండ్) శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. నేత్రదానం తో పాటు, సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మీల్స్ ఆన్ వీల్స్ పేరిట 500 రోజులుగా అల్పాహార వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ సభ్యుల సేవలకు గాను సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి రమేష్, మా శెట్టి గీత,మిట్టపల్లి భాస్కర్, మా శెట్టి దివ్యశ్రీ, డాక్టర్ రాజు,రాయపూడి ఆశాలత, కోలా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడికి భక్తుల పాదయాత్ర

హుజూర్ నగర్,మార్చి21(ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ పట్టణంలోని సాయిబాబా దేవాలయం నుండి మహారాష్ట్రలోని శిరిడి సాయి దేవాలయం వరకు పలువురు భక్తులు పాదయాత్ర చేపట్టారు. గురువారం హుజూర్ నగర్ పట్టణం



లో సాయిబాబా దేవాలయంలో భక్తుల పూజలు చేసి షిరిడి సాయి భక్తుల యాత్రను ఆలయ కమిటీ చైర్మన్ త్రిపురమళ్ల అంజయ్య ప్రధాన కార్యదర్శి ఒరగంట నాగేశ్వరరావు రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గజ్జి ప్రభాకర్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఊరే వెంకయ్యలు ప్రారంభించి మాట్లాడారు. సుమారు 25 రోజులపాటు 20 మంది భక్తులు షిరిడి కి చేరుకోనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి తమ్మన సుజాత, మీసాల కిరన్, భాస్కర్ సతీష్ విజయ్ కుమార్ గోవిందరావు భాగ్యలక్ష్మి కృష్ణకుమారి విజయలక్ష్మి కోడి ఉపేందర్ యాదవ్, రాము వెంకన్న పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచిత విద్యుత్తు వర్తిస్తుంది



సంస్థాన్ నారాయణపురం, మార్చి 21, (ప్రజాజ్యోతి) : తెల్ల రేషన్ కార్డు దారులందరికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం వర్తిస్తుందని సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ లలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును పేదలకు అందిస్తున్నారని తెలిపారు. ఒకవేళ ఎవరికైనా బిల్లు పొరపాటున వచ్చిన దానిని చెల్లించవద్దని ప్రభుత్వమే సూచించింది అన్నారు. ఎన్నికల అనంతరం రేషన్ కార్డుదారులందరికీ ఉచిత విద్యుత్తు పథకం లో భాగంగా 200 యూనిట్ల వరకు ప్రభుత్వమే వారి బిల్లును చెల్లిస్తుందని వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చంద్రారెడ్డి కోరారు.

## ఆలేర్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా జూకంటి రవీందర్

**రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జూకంటి రవీందర్.**



ఆలేరు, మార్చి 21,(ప్రజా జ్యోతి): ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ అడ్వకేట్ జూకంటి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఎన్నికల అధికారి తుంగ హరికృష్ణ ఆలేరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా జూకంటి రవీందర్, ఉపాధ్యక్షుడిగా భోయిన హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా సరసి సంతోష్, జాయింట్ కార్యదర్శిగా పరుండి రవికుమార్, ట్రెజరర్ గా కల్లూరి సిద్దులు, గౌరవ సభ్యుడిగా ఎండి చాంద్ పాషా ఎన్నికయ్యారు. జూకంటి రవీందర్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఇది రెండవసారి.



## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం.... గర్భిణీల సంరక్షణ భర్తల బాధ్యత

**సిడిపిఓ మమత**

మిర్యాలగూడ, మార్చి 21, ( ప్రజా జ్యోతి ): తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం, ఆరోగ్యమని, గర్భిణీల సంరక్షణ భర్తల బాధ్యతని సిడిపిఓ మమత అన్నారు. గురువారం ఐసిడిఎస్ మిర్యాలగూడ ప్రాజెక్ట్ పరిధిలోని ఇస్లాంపురం సెక్టార్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బిడ్డకు ఆరు నుండి 24 నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కారమన్నారు. గర్భిణీల సంరక్షణపై భర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాధవి, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, పద్మజా దేవి, షహీన్, యాదమ్మ, రశీద, ఝాన్సీ,సరితా, శ్రీదేవి, పద్మ,ఆయాలు వెంకటమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యం : ఎం.శుభాష్ రెడ్డి

**మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సమావేశం**



చౌటుప్పల్, మార్చి 21 ( ప్రజా జ్యోతి ): పట్టుదలతో చదివితే ఏదైనా సాధించొచ్చని మాతృశ్రీ డిగ్రీ కళాశాల సెక్రెటరి ఎం.శుభాష్ రెడ్డి అన్నారు.గురువారం జయశ్రీ గార్డెన్లో ప్రథమ,ద్వితీయ,తృతీయ సంవత్సరం మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు సినిమా పాటలకు స్టెప్పులేస్తూ, ఆట పాటలతో ఆకాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా మాతృశ్రీ డిగ్రీ కళాశాల సెక్రెటరీ ఎం.శుభాష్ రెడ్డి,కళాశాల డైరెక్టర్ ఎం.శ్రావణి హాజరైనారు. ఈ సందర్భంగా ఎం.శుభాష్ రెడ్డి మాట్లాడుతూ పట్టుదల, ఏకాగ్రతతో చదివితే సాధించలేనిదేమీ లేదన్నారు.క్రమశిక్షణతో చదువుకుని ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు తమలోని జ్ఞానాన్ని వెలికి తీస్తూ లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలు చేరుకునేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బూసిరెడ్డి మహేందర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నగదు పట్టివేత

తిరుమలగిరి మార్చ్ 21 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ సందర్భంగా వశిష్ట స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద పర్యాయపల్లి గ్రామానికి చెందిన బి సైదులు, పి సోమయ్య, కే గోవిందు, తొట్టి నరసయ్య ఒక్కొక్కరి వద్ద నగదు 2,51,800 ల రూపాయల నగదును పట్టుకొని సీజ్ చేశామని ఎస్సై కే సత్యనారాయణ గౌడ్ తెలిపారు



## మిర్యాలగూడరైల్వే స్టేషన్లో 5 కేజీల వెండి పట్టివేత



మిర్యాలగూడ, మార్చి 21, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో గురువారం ప్రయాణికుడు వద్ద ఐదు కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జి ఆర్ పి సి.ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల నిబంధనల అమల్లో భాగంగా గురువారం ప్రయాణికుడి వద్ద తనిఖీ చేయగా బ్యాగులో ఐదు కేజీల వెండి ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు. సరైన పత్రాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాల



కమ్మ, ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ హుస్సేన్, పీసీలు వెంకన్న, శివ, తదితర సిబ్బంది ఉన్నారు.

## న్యాయవాది ఆకస్మిక మృతి

సంతాపం తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులు.



కోదాడ టౌన్ మార్చి 21( ప్రజా జ్యోతి): కోదాడ: కోదాడ బార్ అసోసియేషన్ కు చెందిన జూనియర్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ (45) ఆనారోగ్యంతో తో గురువారం మృతి చెందాడు. ఆయన మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దేవబత్తిన నాగార్జున రావు, సాధు శరత్ బాబు, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వర రావు, సిలివెరు వెంకటేశ్వర్లు, ఎం వీ ఎస్ శాస్త్రి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, అక్కిరాజు యశ్వంత్, నాళం రాజన్న, మంత్రిప్రగడ రాజారాం, గట్ల నర్సింహా రావు, షేక్ అబ్దుల్ రహీమ్, పలువురు జూనియర్ న్యాయవాదులు తమ సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే ఖాజా మృతి చెందడం విచారకరమన్నారు. ఖాజా మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.



# రాజాపేట మండలంలో తల్లుల కమిటీలు



రాజాపేట, మార్చి 21 (ప్రజా జ్యోతి) పోషణ్ పక్వాడలో భాగంగా గురువారం రాజాపేట మండల కేంద్రంలో, బేగంపేట, పిట్టలగూడెం గ్రామాలలో తల్లుల సమావేశాలు ఏర్పాటు చేసారు . రాజాపేట అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ అధ్యక్షతన తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఇండ్లలో పెరటి తోటను పెంచుకొని ఎలాంటి కెమికల్ మందులు వాడకుండా సేంద్రియ ఎరువులతో కూరగాయల ,పండ్ల చెట్లను పెంచి ప్రతిరోజు భోజనంలో వాటిని చేర్చాలని వివరించారు . అంగన్వాడీ టీచర్లు పార్వతి, భాగ్య, భారతి, చంద్రకళ, విజయలక్ష్మి, చంద్రకళ, ప్రభావతి, వసంత ఐసిడిఎస్ సేవలపై పూర్తి అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న సేవలను పూర్తిగా వినియోగించు కోవాలని తల్లులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, భవితసెంటర్ కోఆర్డినేటర్ సంధ్యారాణి, ఏపిఎం నరసింహ, శ్రీనివాస్ తల్లులు కిశోర బాలికలున్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి
పోసనబోయిన హుస్సేన్



హుజూర్ నగర్, మార్చి 21 (ప్రజా జ్యోతి) : సీజనల్ వ్యాధుల నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెండు, మూడు నెలల నుండి విష జ్వరాలు, కీళ్ల నొప్పులు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వ వైద్య అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రభుత్వ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న డాక్టర్లు, హెల్త్ అసిస్టెం ట్లు, ఆయా గ్రామాలలో హెల్త్ క్యాంపులు పెట్టి గ్రామాలలో విస్తరిస్తున్న విష జ్వరాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.డాక్టర్లు అనుసరి స్తున్న నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ హాస్పిటల్ మీద నమ్మకం పోయిందన్నారు. ప్రజలు ప్రైవేటు హాస్పటల్లో చూయించుకోలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యానికి డబ్బులు లేక కొన్ని చోట్ల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చందాల. బిక్షం, మేగడ.రాములు, సిద్దిల. వెంకటయ్య, కాలవ. వెంకటేశ్వర్లు, అన్నపునేని. మాధవరావు, బండి .గోపి, కోటేశ్వరావు, అనంతుల .వెంకట్ నారాయణ, సైదులు, రాములు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

అనంతగిరి మార్చి 21(ప్రజా జ్యోతి) : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని వాయిలసింగారం,బొజ్జగూడెం తండా,గొండ్రియల గ్రామాల్లో ఎస్సై నవీన్ కుమార్ అధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు.ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించినట్లు తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## బైక్పై తరలిస్తున్న 3.04లక్షల నగదు స్వాదీనం

మిర్యాలగూడ, మార్చి 21, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలు దృష్ట్యా మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సి.ఐ నాగార్జున ఆధ్వర్యంలో గురువారం సిబ్బంది తో కలసి నంది పహాడ్ బైపాస్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా మోటార్ సైకిల్ పై వెళుతున్న ఒక వ్యక్తి వద్ద 3,04,327 ( మూడు లక్షల నాలుగు వేల మూడు వందల ఇరువై ఏడు రూపాయలు) పట్టుబడ్డాయి.ఆ డబ్బులకు సంబంధించిన సరైన పత్రాలు చూపించక పోవడం తో నగదును సీజ్ చేసి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి కి తరలించి నట్లు సిఐ నాగార్జున తెలిపారు ఆయన వెంట ఎస్సై రాంబాబు సిబ్బంది ఉన్నారు.

